## నందిమల్లలో చింతల ముని రంగస్వామి జాతర మహోత్సవం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామంలో వెలిసిన చింత ముని రంగస్వామి జాతర మహోత్సవం ఆదివారం నుంచి మూడు రోజులపాటు ఉత్సవం జరుగుతున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆలయంలో ముని రంగస్వామి కి భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. నిర్వాహకులు అర్చన, దీపారాధన, మహా పూజలను నిర్వహించారు. నేడు నందిమల్ల గ్రామంలోని ముని రంగస్వామి దేవస్థానం లో రాత్రికి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 16న దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో బైక్ రైజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముని రంగస్వామి జాతర మహోత్సవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలను చేయాల్సిందిగా వారు పిలుపునిచ్చారు.



మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 14 ఏప్రిల్ 2025 పేజీలు 8


# అధికారికంగా ముగిసిన సలేశ్వరం ఉత్సవాలు

- ఊహించని విధంగా తరలి వచ్చిన భక్తులు-తగ్గని రద్దీ
- ఊపిరి పీల్చుకున్న అధికారులు






**లింగాల, మేజర్ న్యూస్:** నల్లమల అభయారణ్యంలో సలేశ్వర క్షేత్రంలో ఈనెల 11న ప్రారంభమైన ఉత్సవాలు ఆదివారం అధికారికంగా ముగిశాయి. సలేశ్వరం జాతర నిర్వహించే చెంచులు, భక్తులు సోమవారం నాటికి ఉత్సవాలు కొనసాగించాలని కోరినప్పటికి అటవీశాఖ అధికారులు మాత్రం ఆదివారం వరకు మాత్రమే నిబంధనలు సడలించి భక్తులు అటవి ప్రాంతం గుండా వెళ్లేందుకు అనుమతి ఉండడంతో ఆదివారం రాత్రి మన్ననూరు, ఫరహాబాద్ చెక్ పోస్ట్ లను అదేవిధంగా అప్పాయి పల్లి మీదుగా గిరిజ గుండాలకు వెళ్లే అటవీ దారిలోని పోస్టులను మూసివేశారు.గతంలో మాదిరిగానే మన్ననూరు చెక్ పోస్టు వద్ద శ్రీశైలం వెళ్లే భక్తుల వాహనాలకు రాత్రి 9 గంటల వరకు అనుమతి ఉంటుంది. ఫరహాబాద్ వద్ద ప్రత్యేక అనుమతులు తీసుకున్న వారే అడవిలోకి వెళ్లాల్సి ఉంటుంది. సలేశ్వరం వెళ్లాలనుకునే భక్తులకు మాత్రం అనుమతించేది లేదని అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు.మూడు రోజులపాటు నల్లమల అభయారణ్యం ప్రాంతం భక్తుల సందడితో కళకళలాడింది. పైనుండి కిందికి పారే జలపాతం వల్ల ఏర్పడిన గుండం వద్ద స్నానం చేసి తడి బట్టలతో లింగమయ్య దర్శనం భక్తులకు ఎంతగానో అనుభూతి నిచ్చింది. సలేశ్వరం తెలంగాణ అమర్నాథ్ యాత్రగా ప్రాచుర్యం పొందింది. వరుసగా శని, ఆది , సోమవారాలు మూడు రోజులపాటు సెలవులు రావడంతో వాహనాలన్నీ సలేశ్వరం వైపుకు మళ్ళడం తో వాహనాలు బారులు తీరాయి. వాహనాల రద్దీ పెరగడంతో భక్తులు గంటల తరబడి ప్రయాణించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గత ఏడాదిని పోలిస్తే ఈ ఏడాది భక్తుల రద్దీ పెరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుండి ఎవరు ఊహించని విధంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అటవీశాఖ అధికారులు ఆంక్షలను సడలిస్తూ రాత్రి వేళల్లో కూడా సలేశ్వర క్షేత్రానికి అనుమతి ఇవ్వడం కాస్త ఉపశమనం కలిగింది. లోయలోకి దిగుతూ వస్తున్నాం లింగమయ్య అని కొందరు, దైవ దర్శనం చేసుకుని కొండ ఎక్కుతూ వెళ్ళొస్తాం లింగమయ్య మరికొందరి లింగమయ్య నామస్మరణతో అడవి పులకరించిపోయింది. సలేశ్వరం కొండల్లో,లోయల్లో గంటల తరబడి వేచి ఉండి లింగమయ్య దర్శనం చేసుకున్నారు.స్వామి వారి సన్నిధానం ఎదురుగా పైనుండి కిందికి జాలువారే నీటి దృశ్యం భక్తులకు అందరికీ ఆకట్టుకుంది. మూడు రోజుల ఉత్సవాలలో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ప్రతి ఏటా ఒకసారి మాత్రమే చైత్ర పౌర్ణమి ఉత్సవాలలో భక్తులు భారీగా తరలివస్తారు. అందుకు అనుగుణంగా పోలీసు, అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆటవిశాఖ అధికారుల ఆంక్షలు, టోల్ చార్జీల మోత భక్తులు ఇబ్బంది పడ్డారు. అటవిశాఖ అధికారులు ఫలహాబాద్, అప్పాయిపల్లి వద్ద టోల్ చార్జీలు వసూల్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పగలు ఎండ తీవ్రతను భరిస్తూ ఎత్తైన కొండలు ఎక్కుతూ లోతైన లోయలు దిగుతూ సలేశ్వరం లోయ వద్దకు చేరుకున్నప్పటికీ విపరీతమైన భక్తుల రద్దీని చూసి దైవదర్శనం చేసుకోకుండానే చాలా మంది భక్తులు వెను తిరుగుతూ తీవ్ర నిరాశకు గురయ్యారు.టోల్ చార్జీలను వసూలు చేసే అటవీశాఖ అధికారులు ఈ జాతర ఐదు రోజుల పాటు నిర్వహించి ఉంటే ఇలాంటి పరిస్థితి దాపురించేది కాదని భక్తులు వాపోయారు. టోల్ చార్జీల పేరిట ముక్కు పిండి డబ్బులు వసూలు చేసే అటవీ శాఖ అధికారులు తదిరీతిలో వసతులను కల్పించాలని భక్తులు కోరారు. సలేశ్వర క్షేత్రంలో ధరలను నియంత్రించడంలో అధికారులు చొరవ చూపకపోవడంతో భక్తుల జెబులకు చిల్లులు పడ్డాయి. లింగమయ్య ఉత్సవాలు ప్రశాంతంగా విజయవంతం కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. చెంచులు పూజారులుగా నిర్వహించిన ఈ జాతరకు సుమారు మూడు లక్షల మంది భక్తులు దైవ దర్శనం చేసుకుని ఉంటారని అధికారులు,నిర్వాహకుల అంచనా. భవిష్యత్తులోనైనా చెంచుల, భక్తులు మనోభావాలను దృష్టిలో పెట్టుకుని గతంలో మాదిరిగానే ఐదు రోజుల పాటు రాత్రి, పగలు భక్తులు దైవర్ధనం చేసుకునే విధంగా చూడాలని ప్రభుత్వానికి సలేశ్వరం లింగమయ్య ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గురవయ్య, చెంచు లోకం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు పలువురు చెంచులు,భక్తులు కోరుతున్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే, ఎంపీ






**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న రాంపూర్ గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, ఎంపీ డీకే అరుణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహారాష్ట్ర సామ్రాజ్యానికి చత్రపతి శివాజీ అందించిన సేవలు ప్రశంసనీయమని వారు కొనియాడారు. విగ్రహ దాత ఖాజీపూర్ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డిని ఎమ్మెల్యే ,ఎంపీ అభినందించారు.




సూర్య
www.suryaa.com
సోమవారం
14 ఏప్రిల్ 2025

## ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** ఇదిగానిపల్లి గ్రామంలో సారా రమేష్ గౌడ్ కూతురు కీర్తన వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అభిమన్యు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## శాఖాపూర్ లో ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని శాఖపూర్ లో రాజ్యాంగాన్ని పరిరక్షించి సత్యం, అహింస మార్గంలో దేశంలో సమ సమాజాన్ని నిర్మించాలని జై బాబు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** కల్లేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పలుగు గుట్ట తాండాలో నేనావత్ రవి నాయక్ కూతురు అనూష,వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 2010 -12 ఇంటర్ బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 13 ఏళ్ల తర్వాత కలుసుకుని తమకు చదువు చెప్పిన అధ్యాపకులను ఘనంగా సన్మానించి గౌరవించారు. ఎవరెవరు ఎక్కడెక్కడ ఉన్నారు ఏఏ పనులు చేస్తున్నారు అని తెలుసుకున్నారు. కళాశాలలో గడిపిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అందరూ కలిసి భోజనాలు చేశారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



**గండీడ్ మేజర్ న్యూస్:** ఉరి వేసుకుని యువకుడు కోస్గి ఆనందు (24) ఆత్మహత్య చేసుకున్న ఘటన గండీడ్ మండలం జంగం రెడ్డి పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మద్యానికి బానిసై ఒంటరిగా జీవిస్తూ మనస్థాపానికి గురై జంగం రెడ్డిపల్లి గ్రామం శివారులో చెట్టుకు ఉరి వేసుకుని మరణించినట్లు తెలిపారు. మృతుని అక్క ఈటె యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన.. బిసి కమిషన్ మాజీ సభ్యులు అచారి..



**వెల్దండ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి కుమారుడు. అల్వాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి ఆదివారం. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోత్సర్యంతో ఉండాలని ఆయన అన్నారు. అదేవిధంగా. పిల్లల చదువులకై సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు ఆయన వెంట. బిజెపి మండల అధ్యక్షులు. యాదగిరి. మాజీ ఎంపీటీసీ సభ్యులు. జంగయ్య యాదవ్. రాష్ట్ర నాయకులు. తాడికొండ కృష్ణారెడ్డి. మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. నాయకులు. రామస్వామి. రంగరాతి శ్రీశైలం. రవి. శ్రీనివాస్ రెడ్డి. కుమార్. గెలవయ్య. రమేష్. తదితరులు ఉన్నారు.

## చరిత్ర తెలుసుకునే విధంగా అంబేద్కర్ స్మారక చిహ్నాలు, మ్యూజియం లు ఏర్పాటు చేసింది బీజేపీ పార్టీ



**గద్వాల మేజర్ న్యూస్:** పట్టణంలోని అంబేద్కర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా గంజి పేట లో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అద్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో నీటితో శుద్ధిచేసి స్మరించుకున్నారు. అంతకుముందు బూతు అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని ఎలా మోసం చేసిందో, బిజెపి పార్టీ అంబేద్కర్ ఆశ సాధనకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమా లను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను ఎన్నికల్లో రెండు సార్లు ఓడించి అవమానించిందని, ప్రత్యేకంగా నెహ్రూ అంబేద్కర్ కు వ్యతిరేకంగా ప్రచారం చేసారని అంబేద్కర్ కు భారత రత్న పురస్కారం ఇవ్వకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. పార్లమెంట్ లో అంబేద్కర్ పోటో కూడా పెట్టకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. బీజేపీ పార్టీ పూర్వపు జనసంఘ్ మద్దతుతో అంబేద్కర్ పార్లమెంట్ కుఎన్నికయ్యారు,అంబేద్కర్ కు భారత రత్న పురస్కారం ఇచ్చి గౌరవించింది బీజేపీ పార్టీ. పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో ఆయన పోటో పెట్టింది బీజేపీ పార్టీ అంబేద్కర్ కు సంబదించిన ఐదు స్థలాలను ఆయన పుట్టిన స్థలం ,లండన్ లో ఆయన చదువుకున్న స్థలం,ఆయన మరణించిన స్థలం ఆయన చివరి రోజుల్లో గడిపిన స్థలం,ఆయన బౌద్ధమతం స్వీకరించిన, స్థలాలను పంచతీర్థాలుగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి భావిభారత పౌరులకు ఆయన చరిత్ర తెలుసుకునే విధంగా అంబేద్కర్ స్మారక చిహ్నాలు, మ్యూజియం లు ఏర్పాటు చేసింది బీజేపీ పార్టీ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బీజేపీ పార్టీ ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి డికె. స్నిగ్దా రెడ్డి,రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు,అక్కల రమాదేవి,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, అసెంబ్లి కి పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివా రెడ్డి ,మహిళ మోర్చా నాయకురాలు స్వప్న,బిజెపి నాయకులు చిత్తారి కిరణ్, గంజి పేట బూతు అధ్యక్షుడు తిమ్మన్నా, శంకర్, డబ్బిలేటి నరసింహ,శ్యాం రావ్, మోహన్ రెడ్డి,బూతు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నాచహల్లి గ్రామంలో గావ్ చలో /బస్తి చేలో కార్యక్రమం నిర్వహించిన బిజెపి నాయకులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని నాచహల్లి గ్రామంలో బిజెపి గ్రామ భూత్ అధ్యక్షుడు కావలి అంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెంటపల్లి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర బిజెపి నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం వారి ఫోటోలు పెట్టుకుని ప్రచారం చేసుకుంటుందని సొమ్మొకడిది సోకు ఒక్కడివి అన్న విధంగా ఇక్కడ ప్రచారం జరుగుతుందని , అదేవిధంగా గత ఎన్నికల్లో ఈ రాష్ట ప్రభుత్వంలో వున్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు వాగ్దానాలు అమలు చేయకుండా మాటలతో కాలయాపనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత భావన స్పష్టంగా కనబడుతుందని తెలియ జేశారు . వారి యొక్క బాగోగులు తెలుసుకొని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ కార్యక్రమాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్, ముద్ర ఆయుష్మాన్, భారత్ కిసాన్ సమ్మాన్ నిధి , ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన అనేక సంక్షేమ పథకాలు కేంద్రం నిరుపేదల జీవితాల్లో గొప్ప పరివర్తన తీసుకొచ్చాయని అన్నారు. ఈ నిధులను కేంద్రం నేరుగా పంచాయతీలకు ఇవ్వడం వల్ల గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రామపంచాయతీ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు వాడుకొని చేసిన పనులకు బిల్లును చెల్లించకుండా అప్పటి సర్పంచ్లను ఇప్పటి కార్యదర్శులను మనోశ్చోభకు గురిచేస్తుందని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో నిధులు అవినీతి రహితంగా అంత్యోదయ ఆశయంతో అట్టడుగు వారికి నేరుగా చేరడం వలన వారు ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. కావున ప్రజలు నరేంద్ర మోడీ గారి నాయకత్వం పై పూర్తి నమ్మకంతో , విశ్వాసంతో ఉన్నారని తెలియజేస్తున్నాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ , అసంబద్ధ హామీలను నెరవేర్చలేక ప్రజల్లోకీ ఎల్లలేని పరిస్థితిలో ఉన్నందున రాబోయే స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బిజెపి నాయకత్వానికి పట్టం గడ్డానికి సుముఖంగా ఉన్నారని, ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాచనహల్లి భూత్ అధ్యక్షుడు కావలి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సందా వెంకటేష్ గారు , శక్తి కేంద్ర ఇంచార్జ్ మంటే తిరుమలయ్య, గ్రామ బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు బర్ల వెంకటేష్ ,సురేష్ గౌడ్, బి భాస్కర్, కే నరేష్, కే తిరుపతి, హనుమంతు, నవీన్, మిద్దె శ్రీకాంత్ మరియు బర్ల మల్లేష్ పెద్ద మొత్తంలో మహిళలు పాల్గొనడం జరిగింది.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల మేజర్ న్యూస్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, క్రైస్తవ మైనారిటీల కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకంకు సంబంధించి దరఖాస్తుల గడువు నేటికీ ముగియనుందని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎం.పీ.రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు %https://tgobmmanew.cgg.gov.in% వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో స్వయంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అలాగే మండల అభివృద్ధి కార్యాలయం,లేదా మునిసిపల్ కార్యాలయంలో కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారుడికి రేషన్ కార్డు ఉంటే,ఆదాయ ధ్రువీకరణ పత్రం జతపరచాల్సిన అవసరం లేదని తెలిపారు.స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేడు అంబేద్కర్ జయంతి వేడుకల గోడపత్రిక విడుదల



**అమరచింత, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం అమరచింత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర వనపర్తి జిల్లా కేంద్రంలో జరుగుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల గోడపత్రికను మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ జిల్లా చైర్మన్ గంధం గట్టయ్య మాదిగ, వైస్ చైర్మన్ మాదారి భోజరాజు మాలలు విడుదల చేశారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, ప్రకాశం, శ్యాం కుమార్, దేవరాజ్, శ్యామ్ సన్, గోపాల్, రాము, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పితామహుడు బిపి మండల్ కు కొత్తకోటలో ఘన నివాళి..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బీసీల పితామహుడు బిసి సామ్రాజ్య స్థాపనకు వారి హక్కుల సాధనకై విశేషంగా కృషిచేసిన యాదవ జాతి ముద్దుబిడ్డ బిందెశ్వర ప్రసాద్ మండల్ కు కొత్తకోటలో ఘనంగా నివాళులర్పించారు.. అయినా వర్ధంతి సందర్భంగా కొత్తకోట చౌరస్తాలో బీపీ మండల్ చిత్రపటానికి ఆరాధ్య దైవం బిపి మండల్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు కౌనికాడి రాములు యాదవ్. అడ్వకేట్ కే రాములు యాదవ్ మాజీ వార్డు సభ్యులు వెంకటన్న గౌడ్ మాజీ కౌన్సిలర్ నాగన్న సాగర్ మాజీ కో ఆప్షన్ సభ్యులు వహీద్ సంధ్యా రామచంద్ర జనుంపల్లి విజయ్ జక్కన్న ముదిరాజ్ ఖదీర్ పాషా హెూటల్ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవంతం చేయండి

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే నవభారత నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు సోమవారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అంబేద్కర్ అభిమానులు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరు విధిగా హాజరై జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు పాతుకుల కుర్మయ్య ప్రకటనలో పేర్కొన్నారు

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కొద్దికొద్దిగా ఇప్పుడే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది

**సమాజంలో అసమానతలు రూపుమాపి సమ సమాజ స్థాపన కోసం అలుపెరగని పోరాటం చేసిన ప్రపంచ మేధావి అంబేడ్కర్**

**దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్**



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్ రేపు జరిగే అంబేద్కర్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ. అదేవిధంగా దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన సెంటర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి. విద్య విలువను దేశానికి చాటి చెప్పిన మహనీయుడు. అంబేద్కర్ అని.ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని అమలు చేయడంలో గత ప్రభుత్వం విఫలమయ్యిందని నేటి ప్రభుత్వం అలా కాకుండా చూడాలని.అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని నేతలుకు పిలుపునిచ్చారు. దేశంలో ఉన్న జాతి వివక్షతను, అంటరాని తనాన్ని పారద్రోలిన గొప్ప నాయకుడు అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు కట్టుబడి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కొద్దికొద్దిగా ఇప్పుడే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని.భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

## నేటి నుండి అంతర్రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగు పోటీలు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కోదండరామ స్వామి జాతర సందర్భంగా అంతర్రాష్ట్ర స్థాయి ఎద్దుల బండ లాగు పోటీలు నిర్వహించబడునని కార్యనిర్వాహకులు తెలిపారు సోమవారం నుండి 16వ తేదీ వరకు నిర్వహించబడునని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఏఐపిసి హెచ్ పి జిల్లెల్ల డాక్టర్ ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడని తెలిపారు సీనియర్ సైజు ఎద్దుల పోటీలకు మొదటి బహుమతి 70000 గీత కార్మిక సంఘం గోపాలపేట అందజేయబడును రెండవ బహుమతి 50 వేల రూపాయలు కనకదుర్గ వైన్ గోపాల్పేట అందజేయబడును మూడో బహుమతి 30 వేల రూపాయలు అనూష నాలుగో బహుమతి 20వేల రూపాయలు కొంకలి రామస్వామి ఐదో బహుమతి 15000 రూపాయలు ఆర్ఎస్ రెడ్డి హెచ్ పి పెట్రోల్ పంపు గోపాల్పేట ఆరో బహుమతి పదివేల రూపాయలు నార్య నాయక్ చెన్నూర్ తాండ వారు అందజేయబడునని అదేవిధంగా న్యూ క్యాటగిరి ఎద్దులచే బండలాగు పోటీలకు మొదటి బహుమతి 50 వేల రూపాయలు కటార్ కొండగుట్టి రంగస్వామి వైన్స్ గోపాల్పేట రెండో బహుమతి 30 వేల రూపాయలు సంఘముని బాలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాలపేట మూడో బహుమతి 20 వేల రూపాయలు ఆరెకటిక సంఘం గోపాల్పేట నాలుగో బహుమతి పదివేల రూపాయలు రామలింగేశ్వర స్వామి దేవాలయం భక్త బృందం గోపాల్పేట అందజేయబడునని 6 పళ్ళ సైజు ఎద్దులచే బండలాగు పోటీల్లో బహుమతులు మొదటి బహుమతి 30,000 రూపాయలు పీట్ల కతల్ రేమద్దుల గ్రామం రెండో బహుమతి 20000 రూపాయలు మీసేవ బంగారయ్య పొలికేపాడు గ్రామం మూడో బహుమతి 15 వేల రూపాయలు ఎల్ ఎం హుస్సేన్ భాష గోపాలపేట నాలుగో గోమతి పదివేల రూపాయలు గుపని మహేష్ గోపాల్పేట ఐదో బహుమతి 5000 రూపాయలు కొంకలి రవి అందజేసినట్లు తెలిపారు 17వ తేదీ రోజు ట్రాక్టర్ రివర్స్ మండల స్థాయి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు

## అంతర్జాతీయ కవిసమ్మేళనంలో పాల్గొన్న భీంపల్లి శ్రీకాంత్

**పాలమూరు మేజర్ న్యూస్ :** వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, శ్రీ సాంస్కృతిక సారథి సింగపూర్, వంశీ ఇంటర్నేషనల్ భారతదేశం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఉగాది సాహిత్య సమ్మేళనంలో పాలమూరు జిల్లాకు చెందిన డా.భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభలో నిర్వహించిన కవిసమ్మేళనంలో భీంపల్లి శ్రీకాంత్ "ఉగాది వైభవం" అనే కవితను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వంశీ ఇంటర్నేషనల్ ఛైర్మన్ వంశీ రామరాజు చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, సినీ గేయరచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, కిమ్స్ హాస్పిటల్ ఛైర్మన్ డా. బొల్లినేని కృష్ణయ్య, సింగపూర్ తెలుగు సమాజం పూర్వ అధ్యక్షులు వామరాజు సత్యమూర్తి, డా.జనని కృష్ణ, కార్యక్రమ సంయోజకులు మంగిపూడి రాధిక పాల్గొన్నారు.

## పోలేపల్లి నరేష్ ఆర్థిక సహాయం.

**రాజాపూర్ మేజర్ న్యూస్ :** తిరుమలాపూర్ లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పోలేపల్లి నరేష్, మహనీయుడు భీమ్ రావు డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు 5000 రూ,నగదు అందించారు.



# ముదిరాజుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రం లో బయలు ఆంజనేయ దేవాలయ ఆవరణలో మండల ముదిరాజ్ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశం లో మండల అధ్యక్షుడు కావాలి మొగలప్ప మాట్లాడుతూ రాజకీయ,విద్య వ్యవస్థ లో మన జాతి ప్రజలు చాలా వెనకబడడినారని అందుకు గాను ఐక్యతగా ఉంటూ ,మన రాబోయే తరాలకు చక్కటి విద్యాభ్యాసం అందించాలని ఆ బాధ్యత మన అందరికీ మీద ఉందని చెప్పడం జరిగింది. అదేవిధంగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి సరాఫ్ నాగరాజ్ మాటాడుతూ నేటి ఆధునిక కాలం లో ప్రతి ఒక్కరు మన పిల్లల్ని చదివించాలి, ఆ చదువుతూనే మన వాళ్ళ అభివృధి సాధ్యం అని కొనియాడారు.అలాగే పుట్టి ఈదప్ప మాట్లాడుతూ ఇప్పటికీ ప్రభుత్వాలు మారిన కూడా మన జాతి అభివృద్ధి కి నోచుకోలేదు అందుకు కారణం మన ఐక్యత లోపం అందరి తోడ్పాటు లేకపోవడం, మన లో నాయకులు లేకపోవడం కూడా ఒక్కింత వెంకబడ్డమే. అందుకు గాను రాబోయే రోజుల్లో మన ప్రాంత %మీరూ ,వీూ% సీట్లు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది అని చెప్పడం జరిగింది.కార్యక్రమం లో ముదిరాజ్ మహాసభ కార్యదర్శి శివకుమార్, సంఘం మాజీ అధ్యక్షులు పుట్టి ఈదప్ప, మ్యకల హనుమంతు,ఉపాధ్యక్షులు జలప్ప, ప్రధాన కార్యదర్శికి నీలి వెంకటరములు ,ఇండ్ల మాణిక్ మరియు గ్రామాల అధ్యక్షులు సాయి,సీనియర్ నాయకులు లక్ష్మీ కాంత్ ,సత్తి సత్యనారాయణ,అశోక్ ,తదితరులు అందరూ పాల్గొన్నారు.

# విజయవంతమైన సిఐటియు బైక్ యాత్ర




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శ్రమ దోపిడీ నిరసిస్తూ, సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం సాధించాలని శ్రమకు తగ్గ వేతనము అందించాలని కోరుతూ ఆదివారం రోజు సీఐటీయూ ఆధ్వర్యంలో నారాయణపేట మండల పరిధిలోని గడ్డమీద అప్పక్‌పల్లి గ్రామం నుండి నారాయణపేట జిల్లా కేంద్రముకు బైక్ యాత్ర నిర్వహించారు. ఈ బైక్ యాత్రను తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ సిఐటియు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బల్ రామ్ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ నిర్వహించాలని సిఐటియు పిలుపునిచ్చిందన్నారు అందులో భాగంగా నారాయణపేట జిల్లాలో వివిధ మండలాల కేంద్రాల్లో సామాజిక సమానత్వ కోసం కనీస వేతనం 26 వేలు అమలు కోసం సభలు , సమావేశాలు,సెమినార్లు నిర్వహించడం జరిగిందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి భారత కార్మిక ఉద్యమ నేత బి టి రణదీవే వర్ధంతి విమల రణదీవే జయంతి లను నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా నేడు సామాజిక సమానత్వ కోసం శ్రమ దోపిడీ అంతం కోసం బైక్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువార సిద్ధాంతాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మనువాదపు పాలకవర్గం ప్రజాస్వామ్యం, భారత రాజ్యాంగం, అంబేద్కర్ , స్వేచ్ఛ ,సమానత్వం వంటి విషయాలు నచ్చవన్నారు నిరంకుశ, నియంత విధానాల ఎజెండాతో వారు ముందుకెళ్తున్నారని విమర్శించారు. స్వాతంత్రం పూర్వం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నిటి మార్చి యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారని దీనివల్ల కార్మిక వర్గం కట్టుబానిసత్వంలోకి వెళ్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బయలుదేరిన బైక్ యాత్రకు అంబేద్కర్ చివరస్తాలో ఆశ వర్కర్లు స్వాగతం పలికారు అనంతరం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం కు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ,భారత రాజ్యాంగాన్ని కాపాడాలని నినదించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి ,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నేత కాశీనాథ్,జిల్లా ఉపాధ్యక్షులు డి.కృష్ణయ్య,భీమ్సేన్ ఐకెపి వివో ఏల జిల్లా అధ్యక్షులు భీమేష్ నాయకులు మొగులయ్య, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు నరహరి ,జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాములు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెగారి దస్తప్ప తదితరులు మాట్లాడారు. శంకర్ నిడుగుర్తి శంకర్, ఆశ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్మిక చట్టాల వలన కార్మికులకు తీవ్ర ఇబ్బందులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలు హక్కులను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ అన్నారు.పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నారాయణపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం రెండవ జిల్లా మహాసభలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ హాజరై మాట్లాడుతూ... దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వము కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. కార్మికులు ఏళ్ల తరబడి పోరాటాలు చేసి 44 చట్టాలను సాధించుకున్నారు అని ప్రస్తుతంను మోడీ ప్రభుత్వం వాటిని నాలుగు కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను హరించేస్తుంది ఈ విధంగానే వ్యవహరిస్తే రాబోయే కాలంలో కార్మికులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తామని వారన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘము నారాయణపేట జిల్లా సమితిని ఎన్నుకోవడం జరిగింది. భవనిర్మాణ కార్మిక సంఘము జిల్లా అధ్యక్షులు టి. నర్సిములు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఉప్పరి తాయప్ప,గోపి, ప్రధాన కార్యదర్శిగా ఈసరి రమేష్, సహాయ కార్యదర్శులుగా మల్లయ్య,ఆంజనేయులు,నాగరాజు, వెంకటేష్, కావాలి,జిల్లా సమితి సభ్యులు చింతల దిన్నె వెంకటయ్య, నందిపాడు వెంకటేష్,21 మందితో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సిములు, బాలయ్య, ఎల్లప్ప,సరోజమ్మ, గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీఎస్ యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం





**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యు టి ఎఫ్) 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.టిఎస్ యుటిఎఫ్ పతాకాన్ని యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్య ఎగరవేశారు. ఈ సందర్భంగా ఎన్ కిష్టయ్య మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు ఉద్యమానికి రెండు నేత్రాలుగా సంఘం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం , ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక సంఘం టిఎస్యుటిఎఫ్ అన్నారు. 1974 ఆగస్టు 10న ప్రారంభమైన యుటిఎఫ్ ఉద్యమ ప్రస్థానం ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు, తెలంగాణలో 12 ఏళ్లుగా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సామాజిక బాధ్యతతో పాలమూరు జిల్లాలో కరువు సంభవించగా నిరుపేదల కోసం అంబలి కేంద్రాలు నడిపిందన్నారు.కరోనా సమయంలో పేదల కు సరుకుల పంపిణీ, ఆహారం సరఫరా చేసి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నదన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ యుటిఎఫ్ ను మరింత ఉన్నత స్థితికి తీసుకువెళ్లడానికి కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పని చేయాలని కోరారు.నీతి, నిజాయితీ, నిబద్ధతతో పనిచేస్తున్న యుటిఎఫ్ లో ఉపాధ్యాయులు చేరి, హక్కులను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి వి భాస్కర్, నాయకులు ఎం.మన్యం, కిష్ట్య నాయక్,అజయ్, హేమంత్ కుమార్, శివరాజు, జయంతి, ఖాదరయ్య, తిరుపతమ్మ, శంకర్ నాయక్, టి రాములు,అక్తర్ హుస్సేన్, జి నరేష్, రాములు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## అంజన్న రథోత్సవంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గురవ్ లింగంపల్లి, వర్కూర్ గ్రామాలలో జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజుల అశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మారుతి గౌడ్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మణికంఠ, ఎన్.బి నాయుడు, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



**ఆత్మకూర్,మేజర్ న్యూస్:** ఆత్మకూర్ అగ్నిమాపక కేంద్రంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి.రవికుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.ధర్మ ల ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను విడుదల చేసినట్లు ఆత్మకూర్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఓ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రజలంతా అగ్నిమాపక సిబ్బంది చెప్పిన సూచనలు పాటించి వారి విలువైన ఆస్తులు, ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. ఈనెల 14 నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట ఎస్ఎఫ్ఓ దేవేందర్ రెడ్డి, సిబ్బంది బాలకొండ, కిరణ్ కుమార్, కురుమయ్య, అశోక్ కుమార్ రెడ్డి, శంకరయ్య తదితరులున్నారు.

## బహుజన మహనీయుల జాతర కళాకారుల కమిటీ ఎన్నిక



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో ఈనెల 26న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహుజన మహనీయుల జాతర కోసం కళాకారుల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజన కళాకారులు పని చేయాలని బిఎస్పీ నాయకులు కోరారు. కళాకారుల ద్వారానే తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించిందని, అట్లాగే నూటికి 93 శాతం ఉన్న బహుజనులకు - బహుజన రాజ్యాధికారం కూడా సిద్ధించాలని ఆకాంక్షించారు. మహనీయుల జాతర కళాకారుల కమిటీ కన్వీనర్ గా గుడిపల్లి శ్రీకాంత్, కో - కన్వీనర్లుగా నాగరాజు, పాలాది రేణుక జంగయ్య, విజయ్, శేఖర్, అర్జున్, సుదర్శన్, కిరణ్, సోమన్న, పరుశరామ్ లతో పాటు 20 మందితో కూడిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర %జుజ% మెంబర్ పృధ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్, అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, నాయకులు శ్రీను, మధు, సురేష్, రమేష్ తదితరలు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయాలను నెరవేరుస్తున్నది బిజెపి ప్రభుత్వమే రాష్ట్ర బి జె వై ఎం అధ్యక్షుడు చేవెళ్ళ మహిందర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజ్యాంగాన్నీ అంబేడ్కర్ ఆశయాలను నేర వెరుస్తున్నది కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వమేనని బి జె వై ఎం రాష్ట్ర అధ్యక్షుడు సేరెళ్ళ మహిందర్ అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అంబేడ్కర్ జయంతి ఉత్సవాల అంబే డ్కర్ విగ్రహానికి దేవేందర్ తో పాటు జిల్లా బిజెపి అద్యక్షు డు సత్య యాదవ్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ ,బిజెపి సీనియర్ నాయకులు టి.ఆశప్ప ,బిజెపి జిల్లా కార్యదర్శి సుజాత, పట్టణ బిజెపి అధ్యక్షుడు పి. వినోద్,ఎస్సీ మోర్చా నాయకు లు శుద్ది చేసి శ్రమదానం నివాళులుఅర్పించారు..సందర్భంగా దేవేందర్ మాట్లా డుతు రాజ్యాంగాన్ని పరిరక్షి స్తున్నది బిజెపి మాత్రమే అన్నారు.చంకలో రాహుల్ గాందీ రాజ్యాంగాన్ని పెట్టు కుని రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారనీ మండిపడ్డారు. ఎస్సైలు ప్రజలకు మరిం త చేరువై రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపిని అధికారం లోకి తీసుకురావాలని పిలు పునిచ్చారు. అన్నారు.కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారుల కు నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూడాలని అన్నా రు.ప్రతి గ్రామంలోని ఎస్సీ వాడల్లో పార్టి ముఖ్యనా యకులు, బూత్ కమిటీల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టి పరిష్ఠ తకు కావలసిన అంశాలను చర్చించాలని అన్నారుఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు తదిత రులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను సన్మానించిన ఆదిత్య పరశ్రీ స్వామి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అంబాత్రయ క్షేత్రం త్రిశక్తి పీఠంలో ఆదివారం గౌరవ డాక్టర్ శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రి స్వామి 60 మంది రాష్ట్ర, జాతీయ స్థాయి సైకిలింగ్, ఖో ఖో, షూటింగ్ బాల్ క్రీడాకారిణులకు, క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్, శాలువాతో ఘన సన్మానము చేసినట్లు జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆదివారము విలేకరుల సమావేశంలో తెలిపారు. ముందుగా స్వామి ఆదిత్య పరాశ్రీ స్వామి బి. గోపాలం శాలువా మెమొంటోని అందజేసి ఘనంగా సన్మానించారు. ఆదిత్య పరాశ్రీ స్వామి మాట్లాడుతూ... 13 సంవత్సరాల కాలంలో ఈ త్రిశక్తి పీఠంలో ఇంత మంచి కార్యక్రమము చేయలేదని, 2015లో ఉద్యోగ విరమణ పొందిన తర్వాత కూడా క్రీడా రంగానికి అల్పెరుగని కృషి చేస్తూ, క్రీడలలో మెరుగైన శిక్షణ ఇస్తూ విశ్రాంత పీఈటి బి.గోపాలం స్వంత ఖర్చులతో,గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి, జాతీయ ,రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపడం వెల కట్టలేనిదని, పాల్గొన్న బాలబాలికలందరూ గోపాలమును రోల్డ్ మాడల్ గా తీసుకొని రాణించాలని, ఈ సందర్భంగా గోపాలమును సన్మానించి అభినందించి, క్రీడాకారులకు క్రీడారంగానికి పూర్తి సహకారాన్ని అందిస్తానని ఆదిత్య పరశ్రీ స్వామి సంతోషాన్ని వ్యక్తపరిచారు. అలాగే మక్తల్ కు చెందిన బి.గోపాలం నలుగురు కూతుర్లు, అక్కాచెల్లెళ్లు రూప, దీప, శిల్ప, పుష్ప ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ జాతీయస్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొని ,ప్రశంసా పత్రాలు పొందిన వారిని స్వామి ఆదిత్య పరాశ్రి ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. ఆదిత్య పరాశ్రి స్వామీజీ గంటన్నర సమయం ఇచ్చి క్రీడాకారులను సన్మానించినందుకు బి.గోపాలం స్వామీజీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా షూటింగ్ బాల్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, కార్యదర్శి పి ఈ టి,ఎస్ .రమేష్ కుమార్, పిడి బి. రూప, పెన్షనర్స్ సంగం కార్యదర్శి బి. భాస్కర్, బిజ్వార్ సామాజికవేత్త మహేష్ కుమార్ గౌడ్ ,కృష్ణయ్య, కే. రాజు,అయ్యన్న, ఓబ్లేస్, వెంకటమ్మ ,శాంతమ్మ, మధుబాబు, త్రిశక్తి పీఠం స్వామీజీలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ అధికారులు మాకొద్దు

- స్త్రీ నిధి ఉద్యోగ సంఘాల నేతలు
- పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రాలు





**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రభుత్వం వివిధ శాఖలలో తొలగించిన రిటైర్డ్ ఉద్యోగులలో ఎవరిని తిరిగి తీసుకోకుండా నిర్ణయం తీసుకున్నారు, కానీ స్త్రీనిధి సమాఖ్యలో టెర్మినేట్ కాబడిన మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి తిరిగి రెన్యువల్ తీసుకువచ్చారని సంస్థలో 14 సంవత్సరాలుగా ఆయన ఎం.డి గా కొనసాగుతున్నారని ఆయనపై పలు ఆరోపణల నేపథ్యంలో వేసిన ఎంక్వయిరీ ని అడ్డుకొని తిరిగి రెన్యువల్ తెచ్చుకున్నారని వెంటనే ఆయన రెన్యువల్ను నిలిపివేయాలని స్త్రీనిధి ఉద్యోగ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదులో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తంకుమార్ రెడ్డిలతోపాటు పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ లకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల తొలగించిన రిటైర్డ్ ఉద్యోగులు, విద్యాసాగర్ రెడ్డినీ కూడా టర్మినేట్ చేయబడినప్పటికీ సంస్థ బాధ్యతలు పూర్తిస్థాయిలో వేరొకరికి అప్పగించకపోవడం, తిరిగి ఆయనకే రెన్యువల్ ఇచ్చారని, ఇతర రిటైర్డ్ ఉద్యోగులను కొనసాగించే ప్రయత్న%శీ% నేపథ్యంలో ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారని విద్యాసాగర్ రెడ్డి రెన్యువల్ రద్దు చేసి 5000 కోట్ల స్త్రీనిధి సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్ గా ఐ.ఏ.ఎస్ స్థాయి అధికారికి పూర్తి స్థాయి బాధ్యతలు అప్పజెప్పేలా ప్రభుత్వానికి సూచించడంతోపాటు స్త్రీనిది ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మద్దతుగా నిలవాలని స్త్రీనిధి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగపూర్ రాము,శంకర్ ఇతర ఉద్యోగులు ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , పి.సి.సి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్లను కోరారు.

# కారుకొండలో డాంఎబి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ

- అంబేద్కర్ అందరివాడు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కారుకొండ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో,మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య విశిష్ట అతిథిగా హాజరై డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సభా వేదికపై మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఏఒక్కరికి సొంతం కాదని,బహుజనుల దేవుడని,అంబేద్కర్ ని ఏఒక్క కులానికి అంటగట్టరాదని,మన రాష్ట్రంలో కూడా చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి మాలల ఆరాధ్య దైవమని,వివేక్ వెంకటస్వామి అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరికీ అందరికి తన సహాయ సహకారాలను అందిస్తున్నారని,కారుకొండలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషదాయకమని,అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులకు తన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు,మాల మహానాడు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సరళదేవి,మాల మహానాడు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి,మాల మహానాడు స్టేట్ కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి,విగ్రహ దాత పత్తి నర్సింలు,లక్ష్మమ్మ,సభాధ్యక్షులు కావలి రమేష్,గ్రామ పెద్దలు కేశిరెడ్డి పురుషోత్తం,మాజీ ఎంపిటిసి కేసిరెడ్డి గోపాల్,అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి, నాయకులు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ కర్త, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఆదివారం నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఉయ్యాలవాడలోని అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మనోహర్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ పోతుగంటి ,జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చేయాల్సిన కార్యక్రమాలను బిజెపి నాయకులకు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం డా బీఆర్ అంబేద్కర్ కృషిని, వారసత్వాన్ని గౌరవిస్తూ పలు కార్యక్రమాలను చేపట్టింది. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలని అన్నారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో పెట్టడం జరిగింది తెలియజేశారు. అంబేద్కర్ జీవితానికి సంబంధించిన 5 ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం 'పంచతీర్థాలు' అని పిలుస్తోంది. వాటిని చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత ఉన్న ప్రదేశాలుగా తీర్చిదిద్దిందని అన్నారు. జయంతి ఉత్సవాలను శోభాయమానంగా నిర్వహించుకునేలా అనేక ఏర్పాట్లు చేస్తున్నాం. అంబేద్కర్ తన జీవితాంతం కాంగ్రెస్ తో పోరాటం చేశారు. అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడించేందుకు నెహ్రూ సైతం ఎన్నికల ప్రచారం నిర్వహించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన అనేకమంది విగ్రహాలను పార్లమెంటులో పెట్టారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్కు భారతరత్న ఇవ్వలేదు. భారత రాజ్యాంగం రూపకల్పన చేసి, సామాజిక న్యాయ సంస్కరణలకు డాక్టర్ అంబేద్కర్ అసమానమైన కృషి చేసినప్పటికీ, కాంగ్రెస్ ఆయనకు దక్కాల్సిన గుర్తింపును ఇవ్వలేదు. నరేంద్ర మోదీ నేతృత్వంలో అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం బిజెపి పునరంకితమై పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీలు రాజవర్ధన్ రెడ్డి ,నాగరాజు, సుబ్బారెడ్డి ,ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు జలాల్ శివ, నాగేందర్ గౌడ్, శ్రీనివాస్, అభిలాష్ ,జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు విజయవంతం చేయండి

**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే నవభారత నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు సోమవారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, అంబేద్కర్ అభిమానులు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరు విధిగా హాజరై జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు పాతుకుల కుర్మయ్య ప్రకటనలో పేర్కొన్నారు

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కి ఘన నివాళి!
### -ఎస్.రాజేందర్ రెడ్డి
### జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షులు




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నారాయణ పేట మాజీ శాసన సభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగా దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప దార్శనికుడు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ అభ్యున్నతికి ప్రత్యేక ప్రణాళికలతో అడుగులు వేస్తుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఘన నివాళులని ఆయన తెలిపారు.

## పూలే అంబేద్కర్ జాతర కరపత్రాల ఆవిష్కరణ



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఆదివారం పూలే అంబేద్కర్ 5వ జాతర కరపత్రాలను టియంఆర్పిఎస్ అంజి, ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఏప్రిల్ 27న మహబూబ్ నగర్ జిల్లాలోని ఎం.బీ.సీ గ్రౌండ్‌లో ఈ జాతర జరగనుంది. ఈ సందర్భంగా టిఎమ్ఆర్పిఎస్ నాయకులు కర్రెమ్ అంజి మాట్లాడుతూ... ప్రతి గ్రామపంచాయతీ నుండి ఎస్సీ, బీసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఏప్రిల్ 27న జరిగే జాతరకు సంబంధించిన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ఆర్పిఎస్ నాయకులు బాబు, అంజి, అశోక్, అనిల్, రాజు, పరుశురాం, నరేష్, వెంకటేష్, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న స్టేట్ కమిషన్ చైర్ పర్సన్



**కృష్ణ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని గుడేబల్లూర్ లో వెలసిన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం పాల ఉట్లు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. ఆనంతరం ఆలయ అర్చకులు శాలువాతో సీతాదయాకర్ రెడ్డి ను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ స్వామివారి కరుణ కటాక్షాలుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సీతా దయాకర్ రెడ్డి అభిమానులు, నరసింహారెడ్డి, రవీందర్, వేణుగోపాల్, రాకేష్, నరేష్ తో పాటు తదితరులు ఆమె వెంట ఉన్నారు.

## మనువాదం నశించాలి. రాజ్యాంగం రక్షించాలి.
### - సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పి. ఆంజనేయులు,జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 6 నుండి 14 వరకు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ ను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో పుర వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మాగనూరులో బైకులు బయలుదేరి పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకొవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. ఆంజనేయులు మాట్లాడుతూ...నశించాలని నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ కు కారణమైన మనువాదం నశించాలని అందుకే కార్మిక వర్గం ఐక్యంగా సామాజిక ఉద్యమాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా గోవిందరాజ్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూ... కార్మిక వర్గం ఆర్థిక పోరాటాలతో పాటు కుల వివక్షకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలని మన ఐక్యతకు ఆటంకం కలిగిస్తున్న కుల వ్యవస్థను నశించాలని ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్న పాలకవర్గాలు కుల వ్యవస్థ సుస్థిరంగా ఉండే పద్ధతుల్ని అనుసరిస్తూ పైకి ప్రజలు నమ్మించడం కొరకు అంబేద్కర్ కు నివాళులు జ్యోతిబాపూలేకు నివాళులు సామాజిక ఉద్యమకారులకు నివాళులర్పిస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని కుట్రపూరిత పాలకవర్గాల ధోరణి కార్మిక వర్గం అర్థం చేసుకుని ఐక్య ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు భరత్ కుమార్,వివోఏ ల సంగం జిల్లా నాయకులు రామ్ రెడ్డి, మున్సిపల్ యూనియన్ నాయకులు కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, ఏపీఎస్ జిల్లా నాయకులు నరసింహ, రై సంఘం నాయకులు బి శివ, అశోక్, ఎల్లప్ప, లోకేష్, గోప్లాపూర్ రాము, డివైఎఫ్ఐ నాయకులు బాలు, రాము , గోవింద్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్-జై బాపు-జై సంవిధాన్ యాత్రను విజయవంతం చేద్దాం. -డిసిసి పిలుపు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఏఐసీసీ టిపిసిసి ఆదేశాల మేరకు ప్రతి గ్రామం, వార్డ్ లలో త్వరలో నిర్వహించే జై భీమ్, జై భాపు, జై సంవిధాన్ యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలం, పట్టణ అధ్యక్షులు కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం డీసీసీ కార్యాలయంలో (సివిఆర్ భవన్) జై భీమ్ జై బాపు జై సంవిధన్ యాత్ర పై నారాయణపేట మండలం పట్టణ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజలకు కుల, మత, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ ఈ దేశ సంపదన,అందరికి సమాన హక్కులను అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో అంబేద్కర్ ఆధ్వర్యంలో ఎందరో మేధావులతో కలిసి రాజ్యాంగంను రూపొందించుకున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత డెబ్బై ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తే, నేడు బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ ఆధ్వర్యంలో తిరోగమానం ప్రయాణిస్తూ రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా కులాల మధ్య చిచ్చుపెట్టి, మతా కల్లోలలో సృష్టించి దేశాన్ని విచ్చిన్నం చేసే విధానాలను అవలంబిస్తుందన్నారు. దేశానికి స్వతంత్రం సాధించి పెట్టిన ఎందరో మహానీయులను ముఖ్యంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ లపై స్వయంగా పార్లమెంట్లోనే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతూ అవమానిస్తున్నారన్నారు.వీటిని ప్రజల్లో ఎండగడుతూ ప్రతి గడపగడపకు వెళ్లి జై బీమ్, జై బాపు జై సంవిధన్ పై విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అంతే కాకుండా రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని కానీ వాటిని ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం అవుతున్నామని ఈ యాత్ర ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్నా పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. అదేవిధంగా ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామాలకు, పట్టణాలకు మంజూరైన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా ఈ యాత్ర ద్వారా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్షులు, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. గౌస్,కోట్ల. రవీందర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి, ఆర్టివో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్, డా. సాయిబాబు, మాజీ కౌన్సిలర్లు అలెనూర్ వినోద్, మారుతీ నాయకులు విష్ణు, వెంకట్ రెడ్డి, యూసఫ్ తాజ్, అనిల్, ఎరుకల వెంకటయ్య,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్మిక చట్టాల వలన కార్మికులకు తీవ్ర ఇబ్బందులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలు హక్కులను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ అన్నారు.పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నారాయణపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం రెండవ జిల్లా మహాసభలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ హాజరై మాట్లాడుతూ... దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వము కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. కార్మికులు ఏళ్ల తరబడి పోరాటాలు చేసి 44 చట్టాలను సాధించుకున్నారు అని ప్రస్తుతంను మోడీ ప్రభుత్వం వాటిని నాలుగు కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను హరించేస్తుంది ఈ విధంగానే వ్యవహరిస్తే రాబోయే కాలంలో కార్మికులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తామని వారన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘము నారాయణపేట జిల్లా సమితిని ఎన్నుకోవడం జరిగింది. భవనిర్మాణ కార్మిక సంఘము జిల్లా అధ్యక్షులు టి. నర్సిములు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఉప్పరి తాయప్ప,గోపి, ప్రధాన కార్యదర్శిగా ఈసరి రమేష్, సహాయ కార్యదర్శులుగా మల్లయ్య,ఆంజనేయులు,నాగరాజు, వెంకటేష్, కావాలి,జిల్లా సమితి సభ్యులు చింతల దిన్నె వెంకటయ్య, నందిపాడు వెంకటేష్,21 మందితో ఈ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సిములు, బాలయ్య, ఎల్లప్ప,సరోజమ్మ, గౌసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల పరిధిలో మాజీ మంత్రివర్యులు డా. సి.లక్ష్మారెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాణిపేట్ గ్రామంలో బి.ఆర్.యస్.వి మండల అధ్యక్షులు నవీన్ చారి రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించారు. అనంతరం మండలంలోని మసిగుండ్ల పల్లి గ్రామంలో బి.ఆర్.యస్ పార్టీ గ్రామ ముఖ్య నాయకులు సురేష్ నూతనంగా నిర్మించిన యస్ ఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభించారు. గ్రామానికి సంబంధించిన బి.ఆర్.యస్ పార్టీ గ్రామ ముఖ్య నాయకులు మాజీ వార్డు మెంబర్ కృష్ణయ్య నూతన గృహప్రవేశం కొద్దిరోజుల క్రితం జరిగిన సందర్భంగా, వారి కుటుంబ సభ్యులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మరియు వివిధ గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ జిల్లా మరియు మండల అన్ని గ్రామాల బి.ఆర్.యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 13): దోమ మండల పరిధిలోని అయినా పూర్ గ్రామానికి చెందిన గుడ్ల నవనీత, నల్లదివ్య, గుడ్ల నందిని కి కళ్యాణ లక్ష్మి చెక్కులను దిర్సంపల్లిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, ఉచిత సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడమే గాక అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, ఉప తాసిల్దార్ నర్సింలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్, ఆశన్న గౌడ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులంతా తరలిరావాలి



**– మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13): భారత రాష్ట్రసమితి ఆవిర్భావ రజతోత్సవ సభను ఈనెల 27న వరంగల్ ఎలుకతుర్తి రోడ్ లో నిర్వహించడం జరుగుతుందని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ తెలిపారు. ఈ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈమేరకు ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవ సభ వివరాలు తెలిపారు. ఈ సమావేశంలో కడ్తాల్, మాడ్గుల, ఆ ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాలు

**★ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యేసబితారెడ్డి**

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 13) కందుకూరు మండలం లేమూరులోనిశ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 11 నుండి 14 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పొట్టి ఆనంద్,నాయకులు జైపాల్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# అరుణాచల శివ సేవా సత్సంగ్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13)ః అరుణాచల శివ సేవా సత్సంగ్ ఆద్వర్యంలో మణికొండ ఆంధ్రబ్యాంక్ సర్కిల్ వద్ద చలివేంద్రం కేంద్రాన్ని ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కె.రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరుణాచల శివ సేవా సత్సంగ్ వారు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ఒకరిని ఒకరు ఆదర్శంగా తీసుకొని ఇలాంటి కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్సంగ సభ్యులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతాం

**★కొత్తూర్ మున్సిపాలిటి 9వ వార్డులో నూతన సిసి రోడ్లను పరిశీలించి మాట్లాడిన ఎమ్మెల్యే వీర్లపల్లి**



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13): కొత్తూర్ మున్సిపాలిటిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రజా సమస్యలు ఏ వార్డులో ఉన్నా తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన భరోసానిచ్చారు. కొత్తూర్ మున్సిపాలిటి పరిధిలోని 9వ వార్డులో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి, మున్సిపాలిటి కాంగ్రెస్ అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్‌గౌడ్, నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్, మాజీ సర్పంచ్ జనిగే జగన్, కాంగ్రెస్ నాయకులు ఎమ్మె సత్తయ్య, జగన్‌గౌడ్, చింత సాయి తేజేశ్వర్, బాతుక రాజు యాదవ్, అనిల్, రవీందర్ యాదవ్, తుప్పర రాములు, తుప్పర బాలరాజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 13)ః దోమ మండలపరిధిలో ని తిమ్మాయిపల్లి గ్రామంలో ఉర్సూ ఉత్సవాల్లో స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ముస్లిం మత పెద్దలతో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి,ఉర్సు నిర్వాహకులు సరోజిద్దిన్,సొసైటీ చైర్మన్ యాదవ రెడ్డి, దోమ మండల యూత్ అధ్యక్షులు, జి.శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి, శివకుమార్ రెడ్డి,మాజీ సర్పంచ్ కోళ్ల సురేష్, బంగ్లా యాదయ్య గౌడ్, అంతిరెడ్డి, దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీబాక్వారం ఆంజనేయస్వామి జాతర ముగింపు



- ఘనంగా ముగిసిన జాతర ఉత్సవాలు
- అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
- అన్నం పరబ్రహ్మ స్వరూపం
- మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా

యాలాల్ మేజర్ న్యూస్: (ఏప్రిల్ 13 )మండలం పరిధిలోని హాజీపూర్ గ్రామ చివరలో శ్రీబాకారం ఆంజనేయస్వామి జాతర మహోత్సవలు చివరి రోజు పెరుగు బసంతోత్సవం కనుల పండుగ నిర్వహించారు,ఈ ఆలయం ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన శ్రీ బాకార అంజనేయస్వామి దేవాలయంలో భక్తులు ఏ కోరిక కోరిన సిద్ధిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. సనాతనమైన ఈ క్షేత్రము అతి పవిత్రమైనది అన్నారు.ఆధ్యాత్మి కార్యక్రమాలకు ఈ క్షేత్రము పేరుగాంచిందన్నారు. జాతర మహోత్సవంలో పాల్గొనే భక్తులు పవిత్రమైన మనసుతో పరిశుభ్రమైన దేహంతో శుభ్రమైన దుస్తులతో స్వామివారిని దర్శించి జై శ్రీరామ్ జై శ్రీరామ్ శ్రీరామ నామస్మరణంతో ఆలయం మార్మోగింది అన్నారు,మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ... గత 25 సంవత్సరాల నుంచి శ్రీబాకారం ఆంజనేయస్వామి జాతరలో వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు,అనంతరం ఆలయ అర్చకులు హర్ష జోషి, వేదమంత్రోచ్ఛారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు .అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు,ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లను చేసింది రాత్రి ఘనంగా రథోత్సవం, ఉదయం సత్యనారాయణస్వామి వ్రతం ప్రత్యేక పూజలు పెరుగు వసంతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# వివిధ శుభకార్యక్రమాలల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

★ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్న పట్నం



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13)ః తాండూరు పట్టణంలో ఆదివారం నాడు జరిగిన వివిధ కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.పార్టీ శ్రేణులు, పలువురితో కలిసి వివిధ కార్యక్రమాలల్లో ఆయన పాల్గొన్నారు.పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో జరిగిన నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతకుముందు మజీద్ ఏ మహ్మదీయ లో జరిగిన మజీద్ సందర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్ర్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కరణం పురుషోత్తం రావు,రఘు ,జి.రవీందర్, అబ్దుల్ రవూఫ్ ,ముస్తఫా తోపాటు బిఆర్ఎస్ పార్టీ నేత పట్లోళ్ల నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు.

### స్కాలర్ షిప్ పేరుతో టెస్టులు నిర్వహిస్తున్న శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యంపై

# చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 13) : సుప్రీం కోర్టు, ఏఐసిటిఈ నిబంధనలకు విరుద్ధంగా ఇరవై కోట్ల స్కాలర్ షిప్ టెస్ట్‌ల పేరుతో విద్యార్థులను దోపిడికి గురిచేస్తున్న శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర డిమాండ్ చేశారు. పోచారం మున్సిపాలిటీ యంనంపేట్ పరిధిలోని శ్రీనిధి యూనివర్సిటీలో ఎస్‌యుసిఈటి-2025 స్కాలర్ షిప్ పేరుతో వివిధ కోర్సులకు నిర్వహిస్తున్న పరిక్షలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తు ఆదివారం ఏఐవైఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనిధి యాజమాన్యం ధనార్జనే ధ్యేయంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరీక్ష రాయడానికి విద్యార్థుల నుండి 1000 రూపాయలు వసుల్ చేస్తున్నారని ఇది సుప్రీకోర్టు తీర్పుకు విరుద్ధమని అన్నారు. ఉచితంగా పరీక్ష నిర్వాహించాల్సిన యాజమాన్యం డబ్బులు వసులు ధ్యేయంగా విద్యను వ్యాపారంగా మార్చి డబ్బులు దండుకుంటున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు సల్మాన్ బేగ్, కార్యదర్శి టి.సత్య ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు శేఖర్, వెంకటేశ్వర్, కళ్యాణ్, రాజు, మహేష్, ప్రీతం, రాజేష్, మహేందర్, వంశి, అరుణ్, అవినాష్, ఎండి అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయాలని తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఉదయం 8 గంటలకు జరిగే నూతన అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణకు అన్నీ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు హాజరు కావాలని ఆయన కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 13)ః మోమిన్ పేట మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1999-2000 బ్యాచ్ విద్యార్థులు 25 ఏళ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు. ఉద్యోగరిత్యా తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 50 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం దివంగతులైన మహేష్. నాగరాజు కుటుంబ సభ్యలకు పూర్వ విద్యార్థిల తరుపున వారిని గుర్తు చేసుకుంటూ వారి కుటుంబానికి తగిన సహాయం, ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. పూర్వ పాఠశాల శంకరపల్లి ఎంఈఓ హెచఎం అక్బర్. ఎంఈఓ మల్లేశం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి జ్యోతిని వెలిగించి సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంభించారు. అప్పటి పూర్వ ఉపాధ్యాయులు హెచ్ఎం అక్బర్, నారాయణరెడ్డి, జగదీశ్వర్, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ, శాస్త్రి,శంకర్నాయక్, గీతా బాయ్, శంకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దర్శన్, జయప్రద లకు శాలువ, మెమొంటోస్ పూలమాలలతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు మాజీ మార్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పి శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ల ఫొరం అధ్యక్షులు డి శ్రీనివాస్ రెడ్డి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు మల్లేశం, అఫ్జల్, రాందాస్, ఇతర ఉద్యోగులు, ప్రవీణ్ కుమార్, సంగారెడ్డి, రాందాస్.సంతోష, రమేష్, సంగమేశ్వర్ రెడ్డి, కృష్ణ, భీమ్లా, రాములు, విష్ణు వర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ శారదాబా, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతతోనే అభివృద్ధి సాధ్యం

★ రాంపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో బస్తీ చలో కార్యక్రమం





నాగారం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13)ః బీజేపీ చేపట్టిన బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాంపల్లి గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ వద్ద శుభ్రత చేపట్టారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ప్రతి వ్యక్తి తన పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, గాంధీనగర్‌లోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సేవా దృక్పథంతో సమాజానికి ఆదర్శంగా జీవించాలని, అంతే కాకుండా సబ్‌కా సాత్ ? సబ్‌కా వికాస్ లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బొంగురాల శంకర్ రెడ్డి, మామిడి జంగారెడ్డి, మంచాల మహేందర్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, నెల్లుట్ల నవీన్, ఎలసాని శివరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీధులు అభివృద్ధి
### ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో 12వ వాడలో డ్రైనేజీ కాల్వ లేకపోవడంతో ఆ వాడలోని ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని ఉద్దేశంతో ఈ విషయాన్ని తెలుసుకున్న సూర్యచంద్ర పౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి వెంటనే స్పందించి వాడ ప్రజలకు మురుగునీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా చూసుకోవాలి అని ఇంటి చుట్టుముట్టు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వెంటనే డ్రైనేజీ పైపుల ద్వారా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం ఆ వాడ ప్రజల సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలేమోని రామకృష్ణ.హరీష్ కుమార్.వాడ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ప్రజలు , కాంగ్రెస్ మాయలో పడొద్దు
### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆధిపత్య కుల పార్టీలైన బీజేపీ,కాంగ్రెస్ పార్టీల మాయలోబీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజలు పడొద్ధని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి అంతటి నాగన్న అన్నా రు.ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రంలోని అంబే ద్కర్ భవన్లో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లా డుతూ పార్టీ నిర్మాణంపై చర్చించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దేశంలో బహుజన ప్రజల ఆత్మగౌరవం బీఎస్పీ తోనే సాధ్యమ ని,బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకే నాణేనికి రెండుముఖాలన్నారు.నిరంతరం బలహీన వర్గాల ప్రజలను ఉచిత పథకాల పేరుతో మోసం చేస్తూ,ఆధిపత్య వర్గాలకు అధికారం ఇస్తు న్నాయనారు.ప్రజల సంప దను దోచుకొని పేదలను మరింత పేదలుగా మార్చు తున్నాయన్నారు. బహుజ నుల జీవితాల్లో మార్పు రావాలంటే బీఎస్పీ ఒక్కటే మార్గమన్నారు.అందుకే బహుజన ప్రజలు ఆధిపత్య కుల పార్టీలను ఓట్లతో ఓడిం చి బహుజన రాజ్యాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్,జిల్లా ఉపాధ్య క్షులు చంద్రయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరేంద ర్,మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులు తిరుపతి,నారాయణ పేట అసెంబ్లీ అధ్యక్షులు హన్మంతు, కార్యదర్శి సందుల రాజు,ప్రధాన కార్యదర్శి శివ కుమార్,కోశాధికారి రమేష్, మండల అధ్యక్షులు ధాన పొల్ల రమేష్, సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్, బీఎస్పీ నాయ కులు కావలి రవి కుమార్ యాదవ్, వెంకటన్న ముదిరా జ్,వెంకటేష్, అనిల్,గడ్డం హన్మంతు,, ఆశోక్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా జగదీష్, మాజీ ఎంపీపీ నాగార్జున్ రెడ్డి,డీసీసీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, మదనాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి. శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శకుంతల, దేవరకద్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, సింగిల్ విండో కార్యదర్శి వెంకటయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, వేగనాథ్, హన్మంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓం నమో వేంకటేశాయా....

### - వైభవంగా మహారథోత్సవం





**కృష్ణ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని గుడేబల్లూర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అంబరాన్నంటేలా వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మహరథోత్సవ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారికి పట్టువస్త్రాలు, అభరణాలు, పలు రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి వేధమంత్రోఛ్ఛారణలతో ప్రత్యేక పూజలు ఆరాధన, అభిషేకా కార్యక్రమాలు నిర్వహించారు. ఆనంతరం తెల్లవారుజామున 5 గంటల 30 లకు పచ్చని తోరణాలు, పుష్పాలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన (తెరు) దగ్గర కు స్వామివారి ఉత్సవ విగ్రహలను ప్రత్యేక పల్లకిలో తీసుకువచ్చి రథోత్సవం పై ఉంచి ప్రత్యేక పూజలు,మంగళారతులు చేసి వేలాది భక్తుల గోవిందా గోవిందా నామస్మరణలతో ఆలయ పరిసరాలు హరి నామ్మంతో మార్మోగిపోయింది.భారి జనసంద్రం , మేళ తాళాల మధ్యన భక్తులు భక్తిశ్రద్ధలతో మహారథోత్సవాని ముందుకు లాగారు. భక్తులు తండోపతాండాలుగా స్వామి వారి తెరును లాగడానికి పోటీ పడ్డారు. మహా రథోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తడంతో దేవాలయ పరిసరాలు ఓ సంద్రం వల్లే కిక్కిరిసిపోయయి. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఉత్సవాల్లో పాల్గొన్ని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం పాల ఉట్లు కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. కొలిచిన వారికి కొంగుబంగారమై కోరిన వారికి కోర్కెలు తీర్చే వెంకన్నను భక్తులు కొలుస్తుంటారు. ఆనంతరం భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించి దర్శించుకున్ని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ ఉత్సవాల్లో పరిసరా ప్రాంతాల ప్రజలు,సరిహద్దు కర్ణాటక, మహారాష్ట్ర,ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల భక్తులు ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలి

### - బి.ఎస్.కే గద్వాల టెన్నిస్ లీగ్ టోర్నమెంట్ ముగింపులో పాల్గొన్న. - జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత - మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్





**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జెకె బిల్డర్స్ ప్రోపరేటర్ అధ్వర్యంలో నిర్వహించిన బి.ఎస్.కే గద్వాల టెన్నిస్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ముగింపులో కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. పాల్గొన్నారు. 12 రోజుల నుండి జరిగిన టోర్నమెంట్ లో 14 జట్లు పాల్గొనగా మొదటి విజేత శ్రీనిధి దయాగ్నోస్టిక్ 80,000/-,రెండవ బహుమతి ఎస్ఎఫ్ బ్యాటర్సీ 40,000/- రుపాయలను నిలిచిన క్రికెట్ జట్టు లకు ట్రోఫీ లను సరిత బిఎస్ కేశవ్ అందజేసినారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహసంబంధాలు పెరు గుతాయని, ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సరిత కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకి ప్రోత్సహిస్తుందని యువత సద్వినియోగం చేసుకోవాలని సరిత అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,కోటేష్ మహేష్,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,జితేందర్, టిఎన్ఆర్ జగదీష్, పాతపాలెం ఆనంద్ గౌడ్,దడవాయి నర్సింహులు,కరాటే సత్యం,నిమ్మకాయ పరుశ,రవి,అయ్యప్ప, రహీం తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న బొడ్రాయి
### పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు..



**గండీడ్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సాలార్ నగర్ గ్రామంలో రెండు రోజుల నుండి బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ పూజ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం ఊరేగింపుతో శివానంద్ గురుస్వామి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రారంభమయ్యాయి.అర్చకులు బొడ్రాయి పవిత్రతను, ప్రతిష్టాపన ఆవశ్యకాన్ని వివరించారు.అఖండ దీపారాధన,గణపతి పూజ విగ్రహాలకు అభిషేకం సాయంకాలం మంగళహారతి తీర్థ ప్రసాదవితరణ,జలాధివాసంతో అంగరంగ వైభవంగా మొదటిరోజు ముగిశాయి. లింగమూర్తికి అడ్వకేట్ శివకుమార్ దంపతులు నాగ పడగను బహుకరించారు. ఆదివారం ఊరేగింపు, జలాధివాసము మండల ఆరాధన అగ్ని పూజ, ఆదివాసహెూమాలు, విగ్రహసంస్కారం, పలపుష్పాదివాసం, దాన్యాధివాసం, విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అన్నదాన కార్యక్రమాలు మొదటి రోజు రిటైర్డ్ టీచర్ నర్సప్ప,రెండవ రోజు వీఆర్ఏ చిన్న నరసింహులు నిర్వహించారు.బొడ్రాయి పండుగతో గ్రామమంతా సందడి నెలకొంది.కుల మతాలకతీతంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారని నిర్వాహకులు తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757